DEPARTMENT OF COMPUTER APPLICATIONS

Workshop on "Amazon Web Services"

Event Date: 28.10.2024 to 30.10.2024

A three-day workshop on "Amazon Web Services (AWS)" was conducted by Annamacharya University, Rajampet, on October 28th to 30th, 2024. The event featured key guest, CH. Gopi Raju APSSDC Trainer. He shared their expertise on the importance of AWS CLOUD in various fields such as Information Technology (IT), Healthcare, Education, Media and Entertainment, Startups, Scientific Research

During the workshop, students received practical training on AWS services and tools. They gained hands-on experience in developing AWS-related projects in areas such as mobile applications, automation tools. In addition to acquiring technical skills, students learned how to apply AWS Services to solve real-world problems, enhancing their competitive skills and preparing them for future technological advancements.

The program provided students with an excellent opportunity to explore the future of technology and equip themselves for high-level technological developments in the industry.









అన్నమాచార్య యూనివర్సిటిలో అమేజాన్ వెబ్ సర్వీసస్ వర్క్ షాప్ ప్రారంభం



రాజంపేట (అంతరాత్మ ప్రతినిధి) బోయనవల్లిలోని అన్నమాచార్య యూనివర్సిటీలోని ఎంసీఏ విభాగం ఆధ్వర్యంలో అమేజాన్ వెబ్ సర్వీసస్ వర్క్ షాప్ ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అమేజాన్ వెబ్ సర్వీసస్ వర్క్ షాప్ ఈనెల 28వ తేది నుంచి 30వ తేది వరకు జరగనుందని, ఈ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా గోపీరాజ్, ఏమీఎస్ఎస్ డీసీ వారు విచ్చేయడం జరిగిందన్నారు. అనంతరం ముఖ్య అతిథి గోపీరాజ్ క్లౌడ్ ఉపయోగాలు, ఆపరేటింగ్ సిస్టమ్ విశిష్టత తదితర విషయాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అమేజాన్ వెబ్ సర్వీసస్ వర్క్ షాప్ లో పాల్గొనడం వలన తమ మేధోశక్తిని పెంపొందించుకోవచ్చన్నారు. తమ కళాశాలలో ఇలాంటి వర్క్ షాప్ ను ప్రారంభించి విద్యార్థులకు అమూల్యమైన సలహాలు, సూచనలు ఇవ్వడంపట్ల తమ ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికోసం తమ కళాశాలలో అన్ని మౌళిక వసతులను కల్పించామని, కావున విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్ మల్లికార్జున రావు, ఎంసీఏ విభాగాధిపతి డాక్టర్ సి మదన్ కుమార్ రెడ్డి, డాక్టర్ టి హరికృష్ణ, అధ్యాపకులు, కో-ఆర్డినేటర్ బి హరికృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.



WORKSHOP ON MASTER AI FOR YOUR DAILY TASKS

A workshop on Master AI for Your Daily Tasks was organized by the Department of Computer Applications, Annamacharya University and Rajampet on **18th and 19th September 2026**

The workshop focused on using AI tools to automate tasks, enhance productivity, simplify daily activities, and encourage creativity. Mr. Rajasekhar P., Senior Software Engineer, shared practical insights into AI applications and demonstrated how AI can transform personal and professional life.





తరణం

20/09/2026 | Page No: 6
tharanam.net

అన్నమాచార్య లో ఏఐ వర్క్‌షాప్ ముగింపు

రెండు రోజుల వర్క్‌షాప్ శనివారం ముగిసింది. సెప్టెంబరు 18, 19 తేదీల్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంసీఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.విద్యా వృత్తిపరమైన అవసరాల్లో ఏఐ టూల్స్ వినియోగం, ఉత్పాదకత పెంపు, సమాచార సేకరణ, కంటెంట్ రూపకల్పన తదితర అంశాలపై విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చారు. సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రాజశేఖర్ పి. రెసోర్స్ పర్సన్‌గా పాల్గొని ఏఐ వినియోగంపై అవగాహన కల్పించారు. బాధ్యతాయుతమైన, నైతిక ఏఐ వినియోగం, డేటా గోప్యతపై కూడా విద్యార్థులకు వివరించారు. ఇటువంటి ప్రాయోగిక శిక్షణా కార్యక్రమాలను కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

రాజంపేట. సెప్టెంబర్.19(తరణంప్రతినిధి)అన్నమాచార్య యూనివర్సిటీలో కంప్యూటర్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన "మాస్టర్ ఏఐ -- ఫర్ యువర్ డైలీ టాస్క్స్"



రాజంపేట: ప్రాక్టికల్ నైపుణ్యాలు ఎంతో అవసరం

ఏఐపై అవగాహనతో పాటు ప్రాక్టికల్ నైపుణ్యాలు ఎంతో అవసరమని రిసోర్స్ పర్సన్ రాజశేఖర్ పేర్కొన్నారు. రాజంపేట అన్నమాచార్య యూనివర్సిటీలో "మాస్టర్ ఏఐ – ఫర్ యువర్ డైలీ టాస్క్స్" రెండు రోజుల వర్క్‌షాప్ శనివారం ముగిసింది. ఏఐ ఆధారిత సాధనాలను ఉపయోగించి సమాచారాన్ని వేగంగా సేకరించడం, విశ్లేషించడం, కంటెంట్ రూపొందించడం, ప్రెజెంటేషన్లు సిద్ధం చేయడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఏఐపై అవగాహన సదస్సు



ఏఐపై అవగాహన కల్పిస్తున్న సీనియర్ సాఫ్ట్‌వేర్ రాజశేఖర్

రాజంపేట: అన్నమాచార్య యూనివర్సిటీలో రెండు రోజుల పాటు కృత్రిమ మేధస్సు (ఏఐ)పై అవగాహన సదస్సు శనివారంతో ముగిసింది. కంప్యూటర్ అప్లికేషన్ విభాగం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఏఐ టూల్స్, వినియోగం, విద్యా అవసరాల్లో ఉపయోగం, వృత్తిపరమైన పనులు సులభతరం చేసుకునే విధానాలు, ఉత్పాదకత పెంపు, నేర్చుకునే ప్రక్రియను మెరుగుపరచడం, వాస్తవ పరిస్థితుల్లో ఏఐ వినియోగం తదితర అంశాలను ప్రాక్టికల్ సెషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో సీనియర్ సాఫ్ట్‌వేర్ రాజశేఖర్ ఆధునిక ఏఐ సాంకేతికతలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఆధునిక సాంకేతికతలపై అవగాహన

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే:

రాజంపేట మండలం బోయనపల్లిలోని అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో శనివారం మాస్టర్ ఏఐ ఫర్ యువర్ డైలీ టాస్క్ అనే అంశంపై రెండు రోజుల కార్యశాల నిర్వహించారు. రోజు వారీ పనుల్లో ఏఐ సాధనాలను ఎలా ఉపయోగించుకోవాలి.. సమయాన్ని ఎలా ఆదా చేసుకోవాలనే విషయాలపై ఆయన వివరించారు.